జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 6 మే 2026 పేజీలు : 14


2 లో..

## ధాన్యం కొనుగోలు కోసం రైతుల ఆందోళన

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి

# అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర మంత్రులు హాజరుకానున్నట్లు వెల్లడి
సభా వేదిక ఏర్పాటు చేయాలంటూ ఆదేశం


2 లో..

## జనగణన-2027 శిక్షణ కార్యక్రమం

భూదాన్ పోచంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి)

జనగణన-2027లో భాగంగా మండలంలోని జలాల్ పూర్ రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్‌లో పోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన ఎన్యూమరేటర్లు, సూపర్వైసర్లకు మే 2 నుంచి 5 వరకు శిక్షణ నిర్వహించారు. మంగళవారం పద్మనగర్ కాలనీలో క్షేత్రస్థాయి శిక్షణ చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి ప్రజలు మే 10లోపు  అ ద్వారా స్వీయ గణన చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.




2 లో..

### ప్రజా జ్యోతి' కథనానికి

# అదిరిపోయే స్పందన!

### అన్ని వర్గాల

# అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి
కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయి అని, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.

2 లో..


## ధాన్యం కొనుగోలు కోసం రైతుల ఆందోళన

తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి):

ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు గొట్టిపర్తి గ్రామ రైతులు మంగళవారం నిరసన తెలిపారు. గతంలో జరిగిన కొన్ని అక్రమాల కారణంగా కొనుగోళ్లు నిలిపివేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నామని తహశీల్దార్ దయానంద్‌కు విన్నవించారు. దీనిపై తహశీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ.. రేపటి నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. కార్యక్రమంలో గ్రామస్తులు లింగయ్య, యాకన్న, విఠల్, శేఖర్, వెంకటాచారి, పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి' కథనానికి అదిరిపోయే స్పందన!

**మట్టి మాఫియా అక్రమాలపై రెవెన్యూ అధికారుల ఉక్కుపాదం**

**క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన ఆర్ఐ బాణాల రామిరెడ్డి**

చౌటుప్పల్, మే 05 ( ప్రజా జ్యోతి )

చౌటుప్పల్ మండల పరిధిలోని ఎనగంటి తండా, పీపల్ పహాడ్, అల్లాపురం రెవెన్యూ గ్రామాల్లో యథేచ్ఛగా సాగుతున్న మట్టి మాఫియా అక్రమ దందాలపై 'ప్రజా జ్యోతి' దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలో ప్రకంపనలు సృష్టించింది. నిబంధనలను తుంగలో తొక్కి సహజ వనరులను దోచుకుంటున్న వైనాన్ని 'ప్రజా జ్యోతి' ఆధారాలతో సహ ఎండగట్టడంతో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించారు.

**అక్షరాయుధానికి తలవంచిన అక్రమార్కులు:**

మంగళవారం పత్రికలో వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ఐ) బాణాల రామిరెడ్డి మంగళవారం మధ్యాహ్నం అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఎనగంటి తండా శివారులో నిబంధనలకు విరుద్ధంగా తవ్వి తరలించిన మట్టి గుంతలను ఆయన స్వయంగా పరిశీలించారు.

**క్షేత్రస్థాయిలో వాస్తవాల ఆరా:**

తవ్వకాలు ఏ సర్వే నంబర్లలో జరిగాయి? ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? లేదా? అనే కోణంలో ఆర్ఐ క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. 'ప్రజా జ్యోతి' కథనంలో పేర్కొన్న విధంగా అర్ధరాత్రి వేళల్లో సాగుతున్న అక్రమ రవాణాపై స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ సాగుతున్న ఈ దోపిడీపై పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేశారు.

**కఠిన చర్యలకు సిఫార్సు:**

ఈ సందర్భంగా ఆర్ఐ రామిరెడ్డి మాట్లాడుతూ.. అనుమతి లేకుండా మట్టిని తరలిస్తే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టబోమని హెచ్చరించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, అక్రమాలను వెలుగులోకి తెచ్చిన 'ప్రజా జ్యోతి' పత్రికపై మండల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.


ప్రజాజ్యోతి

బరితెగిస్తున్న మట్టి మాఫియా!

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర మంత్రులు హాజరుకానున్నట్లు వెల్లడి

### సభా వేదిక ఏర్పాటు చేయాలంటూ ఆదేశం





మిర్యాలగూడ, మే 05,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణం గుమస్తాల కాలనీలో చేపట్టిన డబుల్ బెడ్



రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన మిర్యాలగూడ చేరుకొని ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకాలనీకి వచ్చే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెత్తా, చెదారం,చెట్ల తొలగింపు తో పాటు, రోడ్డును డోజర్ తో గుంతలు పూడ్చి సమాంతరం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలోని డ్రైన్లు త్రీఫేజ్ పవర్, ప్రతి ఇంటికి ఎర్తింగ్, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి ఇంటిపై వాటర్ ట్యాంకులకు నీటిని ఎక్కించి నీటి సరఫరాను పరిశీలించాలని, అలాగే ప్రతి ఇంట్లో వైరింగ్ తో పాటు, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అన్ని పనులు వేగంగా పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. బుధవారంలోగా వాటర్ ట్యాంకులను నీటితో నింపడం ,ప్రతి ఇంటికి నీటి సరఫరాను తనిఖీ చేయడం పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రతి ఇంట్లో ట్యాప్ కనెక్షన్ తో పాటు, బల్బులు,ఇతరసౌకర్యాలు చూడాలన్నారు. ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ ఉండడం, పైపులు పగిలిపోవడం లేదా భవిష్యత్తులో సమస్యలు వచ్చేలా ఉండకుండా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ ప్రారంభానికి హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లని చూడాలని, అలాగే ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే సభా వేదిక, ఇతర ఏర్పాట్లను కూడా చేయాలని కోరారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, మిర్యాలగూడ ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్, మున్సిపల్, ఇతర అధికారులు ఉన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి**

**కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

చిట్యాల మే 05 (ప్రజాజ్యోతి ప్రతినిధి): పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొండంత అండగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయి అని, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు ఆయన చిట్యాల,నార్కట్ పల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా,ఆడబిడ్డల వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించేందుకే ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ది చేకూరేలా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరువయ్యేలా నిరంతరం కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ ఎమ్మార్వోలు విజయ్ కుమార్, ఎల్ వెంకటేశ్వరరావు, నయాబ్ తహసిల్దార్ విజయ, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, నార్కట్పల్లి సర్పంచ్ జరిపోతుల భరత్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ సాగర్ల సైదులు, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య,కోనేటి ఎల్లయ్య, జరిపోతుల సత్యనారాయణ గౌడ్, దేశపాక లతా రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బల సందీప రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, బత్తుల ఉషయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, అద్దెల లింగారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచులు మిర్యాల వెంకటేశం, అద్దెల అండాలు రాములు, మహిపాల్ రెడ్డి, శ్రీలత, ఆవుల సునీత, ఆర్ ఐ భవాని నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం



**ఆలేరు మే 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పంగ కిషన్ కు ప్రభుత్వం ఇటీవల దళితరత్న అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా కిషన్ ను మంగళవారం మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వారి కార్యాలయంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళిత అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి):**



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరుబి బోనగిరి రహదారిపై ధర్నా నిర్వహించారు. అంతకు ముందు మోత్కూర్ మార్కెట్ యార్డ్ లోని వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెలరోజులు దాటుతున్నప్పటికీ నేటికి పనులను వేగవంతం చేయలేదని ఆరోపించారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించే విదంగా కాల యాపన చేస్తున్నారని విమర్శించారు. తరుగు పేరుతో రెండు మూడు కిలోలు ధాన్యాన్ని తీస్తూ రైతులను నిండా ముశీచుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను , మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ ,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోశీమల్లు , కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, డి వి ఎం ఎస్ జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్, మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి, దాచారం గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాద్, నేర్లకంటి మత్స్యగిరి, పసునూరి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ల్లు బయ్యని పిచ్చయ్య, బత్తిని తిరుమలేష్, నాయకులు కూరెళ్ల పరమేష్,పురుగుల మల్లయ్య , సామ పద్మా రెడ్డి ,నల్ల ప్రభాకర్, కోక బిక్షం , చేతరాశి వెంకన్న, అన్నందాస్ పొన్నబోయిన మచ్చ గిరి, బందెల శ్రీను, జంగ సతీష్, అవిశెట్టి పాల్గొన్నారు.

# సాగర్‌లో వైద్య శిక్షణ శిబిరం

**- ఎస్.పి.ఎఫ్ సిబ్బందికి సి.పి.ఆర్‌పై ప్రత్యేక అవగాహన**

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు**

**ప్రాణాలను కాపాడే సంజీవని సి.పి.ఆర్**

**- అసిస్టెంట్ కమాండెంట్ విజయ భాస్కర్ రావు ఆధ్వర్యంలో శిబిరం**

**నాగార్జున సాగర్,మే 5 ప్రజా జ్యోతి**

ఆపదలో ఉన్న వారికి చేసే ప్రథమ చికిత్స ఒక ప్రాణాన్ని నిలబెడుతుందని,ప్రతి ఒక ఎఫ్ పి ఎఫ్ సిబ్బంది ప్రాణదాతగా మారాలని తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ నాగార్జున సాగర్ అసిస్టెంట్ కమాండెంట్ డి.విజయ భాస్కర్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డి.జి మరియు జోన్ డి.ఐ.జి ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండ్మెంట్ విజయ భాస్కర్ రావు,ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు,ప్రతాప్ నాయుడుఅధ్యక్షతన సి.పి.ఆర్ మరియు ప్రథమ చికిత్స పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కమలా నెహ్రూ ఆసుపత్రి వైద్యులు సివిల్ సర్జన్ అభినందన్ వారి బృందం పాల్గొని గుండెపోటుకు గురైన వ్యక్తికి ఆసుపత్రికి తరలించే లోపు ఇచ్చే సి.పి.ఆర్ ఎంతటి ప్రాణావసరమో వైద్యులు ప్రాక్టికల్‌గా చేసి చూపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ




క్షేత్రస్థాయిలో పనిచేసే భద్రత ఇబ్బందికి ఆపదలో ఉన్న సాటి మనిషిని కాపాడే వైద్య మెళకువలు కూడా తెలిసి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన సాగర్ డ్యామ్ వద్దకు వేల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారని, ఎవరికైనా హఠాత్తుగా అనారోగ్య సమస్య తలెత్తితే ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుబాబు, వెంకటేశ్వర్లు,ఏఎస్ఐలు పుల్లయ్య, మహమ్మద్,ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డైరెక్టర్లకు సమాచారం ఇవ్వకుండా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం సమంజసం కాదు



**మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు పిఎసిఎస్ డైరెక్టర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం పేలపూడి వెంకటేశ్వర్లు కు సమంజసం కాదని, పదవులపై ఉన్న వ్యామోహం ధాన్యం అమ్ముడుపోక రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించడంలో ఆయనకు లేదని ఆ సంఘం డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, సామ పద్మా రెడ్డి విమర్శించారు. మంగళవారం వారు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ కో ఆపరేటివ్ సొసైటీ లను ప్రభుత్వం రద్దు చేసి రైతుల దగ్గరకి ఎన్నికలకు వెళ్లే దైర్యం లేక నామినేటెడ్ రూపంలో రైతులకు సంబంధం లేకుండా పాలక వర్గాలను ఏర్పాటు చెయ్యాలని చుసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కోర్ట్ మొట్టికాయలు వేసి కొత్త కమిటీలు ఏర్పాటు అయ్యే వరకు పాత కమిటీలను కొనసాగించాలని చెప్పడంతో అధికార పార్టీ వాళ్ళు , అధికారులు పూర్తిగా పాలక వర్గానికి సమాచారం ఇవ్వకుండానే చైర్మన్ గా పదవీ బాధ్యతలు ఎలా చేపడుతారని ప్రశ్నించారు.

# నాణ్యతలేని, లూజు విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**కొనుగోలు చేసిన ప్రతి రైతు రసీదులు తీసుకోవాలి**

**- మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ మేకల ఋష్యేంద్ర మణి**

**ఎరువులు, విత్తనాల దుకాణాల తనిఖీ**

**మిర్యాలగూడ, మే 05,( ప్రజాజ్యోతి ):**

రైతులకు నాణ్యతలేని, లూజు విత్తనాలు విక్రయిస్తే దుకాణదారులపై చర్యలు తప్పవని మిర్యాలగూడ వ్యవసాయశాఖ ఇంచార్జ్ ఏడిఏ మేకల ఋష్యేంద్రమణి హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడలోని పలు ఎరువులు విత్తనాల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు.లో దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దుకాణాల్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహిస్తు న్నామన్నారు. లూజు విత్తనాలు, నాణ్యతలేని విత్తనాలను అమ్మితే ఆ యా దుకాణాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు,విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతిరైతు రశీదు తీసుకోవాలని, రశీదులు జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు.అన్ని రకాల విత్తనాల దిగుబడి ఒకే రకంగా ఉంటుందని కానీ రైతులు కొన్ని రకాల విత్తనాలే అధిక దిగుబడి వస్తాయనే అపోహ పడ కుండా అందుబాటులో ఉన్న విత్తనాలను విత్తుకోవాలన్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లోనే విత్తనాలు కొనాలన్నారు. అధిక ధరలకు అమ్మితే డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమములో మిర్యాలగూడ ఎరువులు విత్తనాల దుకాణాల సంఘం అధ్యక్షుడు తెడ్ల జవహర్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి షఫి ఉన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగు....లాభాలు మెండు

## ఉద్యాన పంటలు, ఆయిల్ ఫాం సాగు రైతుకు మేలు చేస్తుంది

## - ఇంచార్జ్ వ్యవసాయ శాఖ ఏడిఏ మేకల ఋష్యేంద్రమణి

## దామరచర్లలో అవగాహన సదస్సు





**దామరచర్ల, మే 05,( ప్రజాజ్యోతి ):**

రైతులు లాభాలు పొందాలంటే ప్రత్యామ్నాయ పంటలు ముఖ్యంగా పామ్ ఆయిల్ సాగు చేయాలని మిర్యాలగూడవ్యవసాయ శాఖ ఇంచార్జ్ ఎ డి, దామరచర్ల ఎ ఓ మేకల ఋష్యేంద్రమణి అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక - 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల కార్యక్రమం దామరచర్ల మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు శిక్షణ, అవగాహన,సదస్స ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు ఆధునిక వ్యవసాయ సాగు అనే అంశంపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. సాంప్రదాయ పంటల కంటే ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక లాభాలను అందిస్తుందన్నారు. దీనికి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే కాలంలో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు - ఆధునిక విధానాలు కేవలం వరి, పత్తి వంటి పంటలపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే కూరగాయలు, పండ్లు, పూల సాగు వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని అధికారులు రైతులకు సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంట మార్పిడి పద్ధతులను పాటించాలన్నారు. సదస్సులో సర్పంచ్ బంటు రేణుక సిరి మాట్లాడుతూ పెరుగుతున్న విజ్ఞానానికి అనుగుణంగా శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ రైతులు అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేసి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకా లపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాలి ప్రియాంక,ఉద్యాన శాఖ అధికారిణి షేక్ నసీమా, శాస్త్రవేత్త నళిని, ఆయిల్ పామ్ వైస్ ప్రెసిడెంట్ నరసింహరెడ్డి, సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కృష్ణవేణి, ఆయిల్ పామ్ పతంజలి ఫుడ్ కార్పొరేషన్ మధుసూదన్ రెడ్డి, ఆయిల్ పామ్ ఫీల్డ్ స్టాఫ్, ఏఇఓలు,హెచ్ఇఓ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మాటిచ్చిన నెరవేరుస్తున్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు మే 5 ప్రజా జ్యోతి**

ఆలేరులో గత ప్రభుత్వం మిగిలి ఉంచిన పనులన్నీ నెరవేరుస్తానని గతంలో ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ కావచ్చు సిసి రోడ్లు కావచ్చు అండర్పాస్ పనులు కావచ్చు అమలు చేశానని పనులు పనులు జరిగాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరుకు ఎక్కువ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చాను అన్నారు. ఆలేరును అన్ని విధాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు తీసుకుపోతున్నానని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో అభివృద్ధి చేయనటువంటి పనులను కేవలం రెండున్నర సంవత్సరంలో ఆలేరును సుందరవణంగా తయారు చేశామన్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి మాటలు మాట్లాడుతున్నానన్నారు. నాలుగు దిక్కుల నలుగురు మోబై ఒక బీసీ బిడ్డను ఎదగనీయకుండా అడ్డుకుంటున్నారన్నారు. అభివృద్ధి జరగాలంటే సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ అసత్య ప్రచారాలు చేస్తూ ధర్నాలు చేస్తూ నాపై దుష్ప్రచారం చేయడం సరైనది కాదన్నారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది అన్న విషయం గుర్తు చేశారు. రైతు పండించిన ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ ఒక్క రైతు అధర్య పడుద్దని దళారులకు దాన్యం అమ్మకూడదు అన్నారు. గతంలో పండించిన సన్న ఓట్లకు బోనస్ 3000 కోట్లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. భారతదేశంలోనే తెలంగాణను రోడ్డు మాడల్ గా తయారు చేసేందుకు రాహుల్ గాంధీ చూస్తున్నారన్నారు. వరంగల్లో ఏదైతే రైతు డిక్లరేషన్ చేసినాము రైతన్నకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుంటే 20 లక్షల మందికి 21000 600 కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు ఏప్రిల్ 28వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే స్థానిక ఎమ్మెల్యే 30 తారీకు వడ్లు కొనలేదు అని ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడడం ఇంతవరకు సరైంది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎజాస్, మాజీ ఎంపీపీ అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**హుజూర్ నగర్ మే 05 (ప్రజా జ్యోతి)**

పట్టణంలోని గోవిందపురంలో గల అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్లు కే నాగేశ్వరరావు కోరారు. మంగళవారం గోవిందాపురం లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు పంచామృతాలతో



అభిషేకాలు గంధ సింధూరం ఆకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12న హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయంలో గణపతి పూజ, హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వేలాదిమంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హనుమ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదానానికి భక్తులు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ , వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు , కమిషనర్ శ్రీనివాస్ , కౌన్సిలర్ కోలా ఉదయభానుఉపేందర్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు రంగబట్రాచార్యులు,అమర్నాథ్ రెడ్డి, బండారు శ్రీనివాసు, పోటు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల నియమకం

**ఆలేరు మే 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో నలుగురు కోఆప్షన్ సభ్యుల నియమకం కోసం ప్రత్యేక సమావేశం మంగళవారం చైర్మన్ బీజాన బాలమణి నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఎమ్ ఎస్ విజయ్ కుమార్, చింత కింది మురళి, గుత్త షామంతా రెడ్డి, సిపిఎం పార్టీకి చెందిన ఇంతియాజ్ ఇర్ఫాన కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు ఆంజనేయులు, సంపత్, సరిత నీరజ ,మరియమ్మ, కళ్యాణి ,మౌనిక, శివ తదితరులు పాల్గొన్నారు



# యువ కవి జాంగిర్ కు పరామర్శ




**ఆలేరు మే 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన యువ కవి బండ జహంగీర్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో హైదరాబాదులో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆలేరు సీనియర్ జర్నలిస్టు సిరిగిరి స్వామి, దూడల సాగర్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు: హార్టికల్చర్ అధికారి భూక్య రవి నాయక్

**మల్లేపల్లి, మే 5 (ప్రజా జ్యోతి):**

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని డివిజన్ హార్టికల్చర్ అధికారి భూక్య రవి నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగు రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. తక్కువ నీటితో ఎక్కువ కాలం దిగుబడి ఇచ్చే ఈ పంట రైతులకు స్థిరమైన ఆదాయం అందిస్తుందని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందే అవకాశముందని, ముఖ్యంగా ప్రారంభ సంవత్సరాల్లో పప్పుధాన్యాలు, కూరగాయలు పండించడం ద్వారా రైతులు లాభపడవచ్చన్నారు. నేల సారాన్ని కాపాడేందుకు పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జాముని మాధవ్ రెడ్డి, డివిజన్ అగ్రికల్చర్ ఏడీఏ శ్రీలక్ష్మి, ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రాజా గౌడ్, మల్లేపల్లి సర్పంచ్ యుగేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు (ఏ ఓ లు, ఏ ఈ ఓ లు, హెచ్ ఇ ఓ లు), ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, డ్రిప్ ఇరిగేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# మేడే వారోత్సవాలను ఈనెల 7న భువనగిరిలో జరిగే ర్యాలీ గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలి

**ఆలేరు మే 5 ప్రజా జ్యోతి**



ఈనెల 7న భువనగిరిలో మేడే వారోత్సవాల సంబంధించిన ర్యాలీ గొప్ప బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు మేడే వారోత్సవాలను సంబంధించిన కరపత్రాలను మార్కెట్ హమాలీలతో విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత 2014 నుండి నేటి వరకు కార్మిక వ్యతిరేక విధానాలను నిస్సిబ్గా అమలు చేస్తున్నదని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను కలిపి వేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆయన అన్నారు ప్రపంచ కార్మిక వర్గంతో పాటు భారత కార్యవర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని సమ్మె హక్కును కార్మికుల అవసరాలకు అనుగుణంగా జీతభత్యాలు సంక్షేమ పథకాలు లాంటివి కోల్పోవాల్సిన స్థితి ఏర్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోట్లు వచ్చాయి మళ్లీ బ్రిటిష్ కాలం నాటి ఆటవిక పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు ఆనాడు ఎనిమిది గంటల పని దినం కోసం ఏదైతే 1886 చికాగో చికాకు అమరవీరుల త్యాగాల స్ఫూర్తిని తీసుకొని మళ్లీ 14 వ మేడేను పోరాట దినముగా 2026 మే 1 నుండి 7 వరకు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మే 1న మండల కేంద్రంలో మే 7న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలో జరిగే భయమేస్తుంది యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపునిస్తుందని ఆయన అన్నారు ఈ బహిరంగ సభకు అన్ని రంగాల కార్మికులు సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. మార్కెట్ హమాలి కార్మిక సంఘం అధ్యక్షుడు భారీ మెంబర్స్ శ్రీకాంత్ జోగు కుమార్ గెటప్ పాండు నరసయ్య రేగు బీరయ్య పెద్ది ఐలయ్య ప్రభాకర్ పుప్పాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

**-తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు**

**-పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్**

**హుజూర్ నగర్ మే 05 (ప్రజా జ్యోతి)**



భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా మంగళవారం భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ మూడు రాష్ట్రాల ఎన్నికలు ప్రజా వ్యతిరేక పనులకు పాల్పడే వారికి చంపపెట్టు లాంటిదని ప్రజలు సుపరిపాలనకు పట్టం కట్టారని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో కూడా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సుపరిపాలనకు దేశంలో రోజు రోజుకి ప్రజాదరణ పెరుగుతూ వస్తుందని, ఇదే ఆదరణ రాబోయే రోజులలో తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పిడమర్తి చంద్రయ్య, గుండా గోపి, జనిగల శ్రీనివాస్ గౌడ్, మాడుగుల లక్ష్మీనారాయణ, కల్లూరు నితిన్, కామల్ల వంశీ, కొమ్మగాని రామచంద్రు, రుద్రోజు సతీష్, మేకపోతుల పవన్ కుమార్, గునిగంటి నాగరాజు, కొండ వెంకటేశ్వర్లు, వినోద్, పాండ్య స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బ్రహ్మం జీవితం యువతకు స్ఫూర్తి

హుజూర్ నగర్ మే 05 (ప్రజా జ్యోతి)

అమరజీవి కామ్రేడ్ రాంశెట్టి బ్రహ్మం జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని యల్లావుల రాములు ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కామ్రేడ్ రామిశెట్టి బృందం 25వ వర్ధంతి సందర్భంగా విశ్రాంతి భవన నందు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మం సామాన్య కుటుంబంలో పుట్టి పట్టణ అభివృద్ధిలో ప్రజా జీవితాలలో అనేక మార్పుల కోసం తాను బతికిన కాలంలో అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారని వారు కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ, ఎల్లావుల రమేష్, హుజూర్నగర్ మున్సిపల్ కౌన్సిలర్ చిన్నగాని సైదులు,, గుండా రమేష్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, 16 వ వార్డు కౌన్సిలర్ చిట్టి పోతుల భారతమ్మ, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు తూముల శ్రీనివాస్, ఇందిరాల వెంకటేశ్వర్లు చేపూరి వెంకటేశ్వర్లు, రామిశెట్టి వీరనారాయణ, రామ్ శెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పిఏసిఎస్ చైర్మన్

**మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి):**

అనాజిపురం ఏఎంసీ, మోత్కూర్, ఖప్రాయపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని తీసుకువచ్చి గవర్నమెంట్ వారు అందించు మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం రవాణా గురించి లారీలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.



# ప్రజలకు ఆరోగ్య సేవలు సమర్ధవంతంగా అందించాలి

### -జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్

**హుజూర్ నగర్ మే 05 (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు ప్రతి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్ కోరారు. మంగళవారం జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రసిద్ లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రత్యేకంగా క్షయ, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, హెచ్ పి వి వ్యాక్సిన్,తల్లీబిడ్డల ఆరోగ్యం, టీకాల కార్యక్రమం,నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల నియంత్రణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామ స్థాయి వరకు సేవలు అందేలా ఫీల్డ్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్, పద్మ, సూపర్ వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండు సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

**నూతనకల్.. మే 05 (ప్రజా జ్యోతి):**



పార్టీ సీనియర్ నాయకులు తండు సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో సత్యనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా,మండల విద్యాధికారిగా,కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఎన్నో సేవలు చేశారని వారి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షులు మహేశ్వరం వెంకన్న,సర్పంచ్ జటంగి గణేష్ యాదవ్, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య,బూరెడ్డి సంజీవరెడ్డి, మట్టిపల్లి గంగయ్య,జహంగీర్, జటంగి గణేష్ యాదవ్,మూడ్ శంకర్ నాయక్,బద్దం ప్రశాంత్ రెడ్డి,మేడిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు,వ్యాపారాలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుంది

### -బంగారు దుకాణాలలో అత్యాధునికమైన సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి

### -కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు

**హుజూర్ నగర్ మే 05 (ప్రజా జ్యోతి)**

బంగారు దుకాణాల యజమానులు దుకాణాల నందు అత్యాధునికమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు తెలిపారు. మంగళవారం సర్కిల్ కార్యాలయం నందు పట్టణ బంగారు దుకాణాల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు మాట్లాడుతూ మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉన్నదని వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆర్థికపరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణ చర్యలు సైతం తీసుకునేలా షాప్ యజమానులను మోటివేట్ చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహ్ ఐపిఎస్ సూచించారని తెలిపారు. విలువైన ఆభరణాలు సేఫ్ లాకర్లలో ఉంచాలని సేఫ్ లాకర్ లేనట్లయితే వస్తువులు రాత్రిపూట దుకాణంలో ఉంచకూడదని హెచ్చరించారు. ప్రజలకు, వ్యాపారాలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుందని, స్వీయ రక్షణ చర్యలు సైతం యజమానులు పాటించాలని ఈ సందర్భంగా కోరారు. దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో 24 గంటలు పోలీసు బీట్ సిస్టం పెంచడం జరిగినది అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మోహన్ బాబు, బంగారు దుకాణాల యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# విప్ అయిలయ్య దిష్టిబొమ్మ దహనం



**ఆలేరు, మే 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారంఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై బీర్ల అయిలయ్య చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఇరిగేషన్, ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన హరీశ్ రావు వంటి సీనియర్ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. పదవిలో ఉన్నామనే అహంకారంతో మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల్లో 30 శాతం వరి కూడా కొనుగోలు కాలేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్, ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్, జింకల రామకృష్ణ, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, జింకల భరత్, ఎస్.కె మహమూద్, జనగాం వెంకట పాపిరెడ్డి, మామిడాల భానుచందర్, పల్లె మహేష్ ఎండి జమాల్,ప్రశాంత పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నార్కట్ పల్లి, మే 5 ( ప్రజా జ్యోతి): నార్కట్పల్లి,చిట్యాల మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి ఁ షాది ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్థిక భరోసాను అందజేస్తున్న అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒకరికి ఈ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, గాయం శ్యాంసుందర్ రెడ్డి, బత్తుల ఊశయ్య, తాసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పొలం బాటలకు మెరుగులు



చింతలపాలెం, మే 5 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కొత్తపొల్లు రైతు బాట అభివృద్ధి పనులు పూర్తి అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి వెల్లడించారు. సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ సహకారంతో లిఫ్ట్ ఇరిగేషన్ పైప్ లైన్ పనులలో వచ్చిన మట్టితో సుమారు 2 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పొలాలకు వెళ్ళే రైతులు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు సులభంగా రాకపోకలు సాగించవచ్చని అన్నారు. రేపటి నుంచి అచ్చెనకుంట దారి అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా పడిన కో ఆప్షన్ సభ్యుల ఎంపిక




**మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎంపిక వాయిదా పడింది. నాలుగు కోఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి మొత్తం 16 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. సభ్యుల నియామకం కోసం మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోరం కోసం అవసరమైన 11 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో వార్డు కౌన్సిలర్లు సమావేశాన్ని బైకాట్ చేశారు. కొందరు పార్టీ నాయకులు జోక్యం చేసుకొని పార్టీ కార్యాలయంలో అంతర్గతంగా చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. ప్రధానంగా కౌన్సిలర్ల మధ్య సఖ్యత, సమన్వయం కుదరకపోవడంతో నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాలేదు. దీంతో కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో మధ్యాహ్నం 2.30 గంటల వరకు సమావేశాన్ని వాయిదా వేశారు. తిరిగి నిర్వహించిన సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో సమావేశం మళ్లీ వాయిదా పడింది. తదుపరి సమావేశాన్ని కౌన్సిల్ నిర్ణయం మేరకు నిర్ణయిస్తామని మున్సిపల్ కమిషనర్ కే. సతీష్ కుమార్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు కొరత లేకుండా చూడాలి: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాల పల్లి ఆనంద్

**మల్లేపల్లి,ఏప్రిల్ 5, ( ప్రజా జ్యోతి):**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు కొరత లేకుండా చూడాలని, తూకంలో మిల్లర్లు చేస్తున్న మోసాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశెల్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో కూడా అన్యాయానికి గురిచేయడం దురదృష్టకరమన్నారు. లారీలు లేవనే కారణంతో రోజుల తరబడి ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ల వద్దకు చేరుకున్న ధాన్యంలో క్వింటాకు 2 నుండి 4 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ప్రశ్నిస్తే తేమ ఎక్కువగా ఉందని, నూకలు అవుతున్నాయని వివిధ కారణాలు చూపిస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కొందరు వ్యాపారులు గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు చేసి మార్కెట్‌లో రైతుల పేరుతో విక్రయిస్తున్నారని కూడా పేర్కొన్నారు. ప్రతి గింజ కొనుగోలు చేస్తాం అని చెప్పిన ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించిన ఆయన, ధాన్యం కొనుగోలు లో జరుగుతున్న జాప్యం మరియు అవకతవకలకు వ్యతిరేకంగా ఈ నెల 11న జరిగే కలెక్టరేట్ ధర్నాకు రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కావలి కృష్ణయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు

## - ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్

**హాలియా,మే5(ప్రజా జ్యోతి)**

భద్రత నేరాల నియంత్రణ నిందితుల గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని హాలియా ఎస్ ఐ బి.సాయి ప్రశాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని పులిమామిడి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమెరాలు అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో నేరాలను నియంత్రించేందుకు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా




ప్రశాంతమైన వాతావరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని చెప్పారు. ప్రతి గ్రామంలో దాతలు స్థానిక ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి: పీఓఎమ్ హెచ్ఎన్ డాక్టర్ నాజీయా

**నూతనకల్...మే 05 (ప్రజా జ్యోతి):**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడం ద్వారా ప్రసూతి సేవలను మెరుగుపరచాలని పీఓఎమ్ హెచ్ఎన్ డాక్టర్ నాజీయా అన్నారు.. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. ఈ మేరకు రికార్డులను పరిశీలించారు.. అనంతరం ఆశ డే సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. 12 వారాలలోపు గర్భవతులను గుర్తించి ఎంసీ హెచ్ పోర్టల్ ఆన్లైన్ చేసి మెడికల్ ఆఫీసర్ ద్వారా పరీక్షలు చేయించాలని సూచించారు.. ప్రభుత్వ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్, అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, మెరుగైన వసతులు, సౌకర్యాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ప్రతీ గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీ చేయించేలా చూడాలని ఆశా వర్కర్లను కోరారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు ప్రతీ నెల దాదాపు 10 డెలివరీలైన అయ్యేలా చూడాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత రెడ్డి, సీహెచ్ఓ చరణ్ నాయక్, పీహెచ్ఎన్ దయామని, హెచ్ఎస్ చిన్ని, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు సైరెడ్డి వీరారెడ్డి..

నూతనకల్... మే 05 (ప్రజా జ్యోతి):

టాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సై రెడ్డి వీరారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టాక్టర్ యూనియన్ సభ్యులు మంగళవారం తెలిపారు ఉపాధ్యక్షునిగా బొజ్జ మహేష్ కార్యదర్శిగా సాబది ఉపేందర్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు తమ ఎన్నికలకు సహకరించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జక్కుల రవి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముత్యంరెడ్డి వెంకన్న సుధీర్ రెడ్డి ఉప్పలయ్య ఉపేందర్ లక్ష్మణ్ సతీష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# గుండెపోటుతో మహిళ మృతి

**తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో గుండెపోటుతో మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాసరి సరోజ (53) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుండెపోటుతో మృతి చెందింది. మృతురాలికి భర్త వీరసోములు, ఇద్దరు కుమార్తెలు కలరు. ఆమె మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# జనం మెచ్చిన పోలీస్ సార్... రాజశేఖరుడు...!

## మిర్యాలగూడ పై ప్రత్యేక ' ముద్ర ' వేసిన డీఎస్పీ ప్రత్యేక బదిలీపై వెళ్తున్న జనస్నేహితుడు

**మిర్యాలగూడ, మే 05,( ప్రజాజ్యోతి ):**

ఎందరో అధికారులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ కొందరు మాత్రమే తమ దైన పనితీరుతో ప్రజల మన్ననలు పొంది.. చాలాకాలం గుర్తుండేలా తమదైన ముద్రవేసిపోతారు... ఆకోవకు చెందిన వారే మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు. అక్రమాలపై ఉక్కు పాదం మోపి అణచివేసి... గంజాయి మత్తులో



చిద్రమైపోతున్న యువత భవితవ్యాన్ని కాపాడి... నిరంతర నిఘాతో సిబ్బందిని అలర్ట్ చేస్తూ... ఫ్రెండ్లీ పోలీసింగ్ కు సరైన భాష్యం చెప్పారు జన స్నేహితుడైన ఆ ఖాకీ సార్.మిర్యాలగూడ సబ్



డివిజన్ పోలీస్ అధికారిగా (డీఎస్పీ) బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన శైలిలో పాలన సాగించి,శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేని ధోరణి ప్రదర్శించిన రాజశేఖర్ రాజు సిఐడికి బదిలీ అయ్యారు. ఆయన పదవీ కాలంలో సాధించిన విజయాలు, తీసుకున్న కఠిన నిర్ణయాలు స్థానికుల్లో చెరగని ముద్ర వేశాయి.

### గంజాయిపై ఉక్కుపాదం:-

అప్పటివరకు మిర్యాలగూడలో విచ్చలవిడిగా కొనసాగిన గంజాయి, డ్రగ్స్ రవాణా విక్రయాలు యువత ను పెడత్రోవ పట్టించాయి. గంజాయి మత్తులో వీధి పోరాటాలు కొనసాగాయి.? ఈ క్రమంలో యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి మహమ్మారిపై రాజశేఖర్ రాజు మొదటి రోజు నుండే యుద్ధం ప్రకటించారు. నియోజకవర్గంలో గంజాయి విక్రయ కేంద్రాలపై మెరుపు దాడులు నిర్వహించి, రవాణా నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వందలాది కిలోల గంజాయిని సీజ్ చేయడంతో పాటు, ఈ అక్రమ వ్యాపారంలో ఉన్న కీలక నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు. రూటు మార్చి మత్తు గోలీలను, చాక్లెట్లను వాడుతున్న యువత మత్తు వదిలించారు. నిరంతరం తనిఖీలతో కట్టడి చేయగలిగారు.

### పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు బ్రేక్ :-

?పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం (పిడిఎస్ ) అక్రమ మార్గంలో తరలుతున్న వైనంపై ఆయన ప్రత్యేక నిఘా పెట్టారు. పెద్ద స్థాయిలో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చే ఘరానా బియ్యం




అక్రమ వ్యాపారులపై కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, పదేపదే తప్పు చేస్తున్న దందా నిర్వాహకులపై పిడి యాక్ట్ నమోదు చేయడం జిల్లాలోనే సంచలనం సృష్టించింది. ఈ కఠిన చర్యతో అక్రమ రవాణా చేసే వారికి వణుకు పుట్టించి, పేదల బియ్యం పక్కదారి పట్టకుండా కట్టడి చేశారు.

### రౌడీ షీటర్లకు సింహస్వప్నం :-

లా అండ్ ఆర్డర్ విషయంలో రాజశేఖర్ రాజ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. పట్టణంలో అసాంఘికకార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, పద్ధతి మార్చుకోని వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. దీంతో సాధారణ ప్రజలు నిర్భయంగా తిరిగే వాతావరణం ఏర్పడింది.

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా

పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్య ప్రజల పట్ల ఆయన ఎంతో గౌరవంగా ఉండేవారు.బాధితుల సమస్యలను ఓపికగా విని,తక్షణమే పరిష్కార దిశగా అడుగులు వేసేవారు. “న్యాయం జరుగుతుంది” అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడంలో ఆయన విజయం సాధించారు. పలు సామాజిక, ఆధ్యాత్మిక సంస్థలు చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని పట్టణ ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్ ఎలా ఉంటారో నిరూపించారు. రాష్ట్రంలో అనేక సంచలన కేసుల్లో దర్యాప్తు అధికారిగా విశేషమైన సేవలు చేసిన రాజశేఖర్ రాజు పనితీరును గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులతో సిఐడి విభాగానికి ఆయనను బదిలీ పేరుతో రప్పించుకున్నారు. కీలకమైన కేసును ఆయనకు అప్పగించేందుకే బదిలీ జరిగిందని విశ్వసనీయ సమాచారం. నిబద్ధత గల అధికారిగా, నేరస్తుల పట్ల కఠినంగా,ప్రజల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించిన రాజశేఖర్ రాజు సిఐడికి బదిలీపై వెళ్తుండటంతో మిర్యాలగూడ ప్రజలు ఆయన సేవలను గుర్తు చేసుకుంటున్నారు. ఆయన తన తదుపరి బాధ్యతల్లో కూడా మరిన్ని విజయాలు సాధించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# వరికి ప్రత్యమ్నాయంగా ఉద్యాన పంటలు సాగుచేయాలి .. ఏ డి ఏ ప్రశాంతి

**కోదాద రూరల్ మే 5( ప్రజాజ్యోతి):**

పంట మార్పిడి లో భాగంగా వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలను సాగు చేసినట్లు అయితే తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని కోదాడ డివిజన్ వ్యవసాయ సంచాలకులు పి ప్రశాంతి అన్నారు. రైతు వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గుడిబండ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు, ఉద్యాన పంటల సాగు పైన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు వరికి బదులుగా ఆయిల్ తోటలు సాగు చేసినట్లయితే అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటి నాలుగు సంవత్సరాలు కాపాడు కున్నట్లు అయితే 30 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చని ప్రభుత్వాల అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ముందుకు రావాలని కోరారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రాయితీలను అందిస్తుందని రైతులు ఉద్యాన పంటలు సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ




కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారి పి అనిత, ఎం పి డి ఓ విశాఖ హుస్సేన్,ఎం పి ఓ రాంబాబు వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్, సర్పంచ్ మందుల నాగయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అవినాష్ రెడ్డి, విస్తరణ అధికారులు రంగు ముత్యంరాజు, అనిల్, ఏ ఈ ఓ లు సల్మా, మహేష్, నగేష్, అఖిల్ రైతులు రఫీ, సజ్జ త్రివేది, విరస్వామి, శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్రావు, పుల్లయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులకు డ్రిప్, ఆయిల్ పామ్ సాగు పైన అవగాహనా కల్పించేందుకు ప్రత్యేకంగా స్టాల్ లు ఏర్పాటు చేశారు. గ్రామం లో కూరగాయలు సాగు చేసే రైతులకు ఉచితంగా కూరగాయ విత్తనాలు పంపిణి చేశారు.

# మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: సర్పంచ్ యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు భారీ డ్రైనేజ్ పనులు ముమ్మురంగా కొనసాగుతున్నాయి. కోపరేటర్ బ్యాంకు సమీపం నుండి ప్రధాన మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి ప్రారంభించి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తెలిపారు.

# 25 రోజులుగా..చిల్లాపురంలో ఒక్క బస్తా ధాన్యం కొనుగోలు చేయలేదు

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నారని నిలతీత

### కాంగ్రెస్ నేతలకు రైతులంటే చిన్నచూపు

### సిపిఎం జిల్లా నేత శ్రీనివాస చారి విమర్శలు

**సంస్థాన్ నారాయణపురం,**

మే 05, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామంలో ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఒక బస్తా కూడా కొనుగోలు చేయలేదని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జీ శ్రీనివాసాచారి నిలదీశారు. రైతు సమస్యలపై గత రెండు రోజులుగా సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పర్యటిస్తున్నారు. మంగళవారం చిల్లాపురం దాన్యము కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. గత 25 రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్ద పోసి రైతులు ఎదురుచూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు ఒక్క బస్తా ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైతులు అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని పండించి అమ్ముకోవడానికి నాన్న తండాలు పడుతున్నారని తెలిపారు. అప్పులు చేసి పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేకపోతున్నారని వివరించారు. నల్లగొండ జిల్లాలో అధికారులు కొంతమేరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని,



పక్కనే ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రైతులు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులకు చెప్పి దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని శ్రీనివాస్ ఆచారి డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తో కలిసి ధర్నా కార్యక్రమాన్ని చేయనున్నట్లుగా శ్రీనివాసాచారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతకాయల నరసింహ, మారగోని లక్ష్మయ్య, గూదే యాదగిరి, మల్లమ్మ, పగిళ్ల దశరథ, శేఖర్ ,బూడిద రాములు ,వల్లపు రామకృష్ణ, దుబ్బాక అంజయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ

### ప్రెసిడెంట్ ఎంజేఎఫ్ లయన్ నారబోయిన రవి




**మునుగోడు, మే, 05,( ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల కేంద్రంలోని మీా= ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎంజేఎఫ్ లయన్ నారబోయిన రవి పేద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణ నిర్వహించడం జరిగింది సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. రాములు, మునుగోడు తహశీల్దార్ నేలపట్ల నరేష్, ఎస్సై ఇరుగు రవి, కనగల్ ఎస్సై .రాజీవ్ రెడ్డి, చండూరు ఎస్సై . శివకుమార్, సర్పంచ్ పాలకూరి రామాదేవి హాజరై విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ లయన్స్ క్లబ్ నారా బోయిన రవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు విద్యలో మరింత ముందుకు సాగేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. లయన్స్ క్లబ్ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని గతంలో సేవా కార్యక్రమాలు చేశామని కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వీజీఖీ లయన్ నారబోయిన రవి , కార్యదర్శి పాలకూరి నర్సింహ గౌడ్, కోశాధికారి మిర్యాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు-1 మిర్యాల వెంకన్న మిర్యాల శ్రీనివాస్, నారబోయిన సుధాకర్, రావిరాల కుమారస్వామి, ఎస్.ఆర్. వెంకటేశ్వర్లు, సీహెచ్. బిక్షమాచారి, సాంబరాజు శ్రీనివాసరావు, కంభంపాటి అరుణ్, పాల్వాయి చెన్నారెడ్డి, బెల్లి సందీప్, బొడ్డు హరిప్రసాద్, సంగిశెట్టి పరమేష్, బండారు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**అనంతగిరి, మే 05 (ప్రజాజ్యోతి)**

భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశన్ని విజయవంతం చేయవలసిందిగా అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల ఏడో తారీఖున నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు కోదాడలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నరాని అన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో పార్టీ ప్రణాళిక గురించి నాయకుల విధివిధానాల గురించి చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు. కోదాడలో నిర్వహించబోయే విస్తృతస్థాయి సమావేశానికి మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని పార్టీ బలోపేతాన్ని గుర్తుచేయాలని కోరారు.నేడు నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడుచుకుంటున్న తీరు అమానుషమని గెలిచిన నాటినుండి ఓటర్లను మర్చిపోయి గుర్తింపు లేని అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గంగా కోదాడ ఈరోజు వెలవెలబోతుందని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి స్వస్తి చెప్పి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టే రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు విద్యార్థి నాయకులు ప్రతి ఒక్క కార్యకర్త పాలుపంచుకోవాలని ఆయన తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ప్రజలకు విశ్వాసం- నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమానూరు ,మే05(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ప్రజలకు విశ్వాసం ఉంటుంది నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య సమక్షంలో పలు గ్రామాల్లోని లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ 95మందికి గాను రూ.95లక్షల 36వేల 47లు .అదేవిధంగా షాదీ ముభారక్ 03 చెక్కులకు గాను రూ. 3లక్షల 3వందల48లు కలిపి మొత్తం..రు.98లక్షల 6వేల 395ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల కోసమే హామీలు ఇచ్చి మాట తప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తుందన్నారు. రాష్ట్ర ఖజాన పరిస్థితి బాగా లేకున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పధకం దేశానికే ఆదర్శమన్నారు. సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ హఫీజ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, పిసిసి డెలిగేటు , తదితరులు, పాల్గొన్నారు.



# భార్య కోసం టవర్ ఎక్కిన భర్త... రెండు గంటల హైడ్రామా!

**భూదాన్ పోచంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన గంగాదేవి సాయి ప్రకాష్ కుటుంబ వివాదంతో మనస్థాపానికి గురై మైసమ్మ గుడి వద్ద ఉన్న సెల్ టవర్‌పైకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించాడు. భార్యతో గొడవ జరిగి ఆమె పుట్టింటికి వెళ్లిపోవడంతో ఆమెను తిరిగి తీసుకురావాలని కోరుతూ ఈ చర్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఫోన్ ద్వారా భార్యతో మాట్లాడించి సాయి ప్రకాష్‌ను సమాధానపరచడంతో అతను దిగాడు. సుమారు రెండు గంటల పాటు టవర్‌పై ఉండి హల్చల్ చేసిన ఈ ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది.



# రైతు కుమారుడి పీహెచ్‌డీ విజయం... యువతకు ఆదర్శం



భూదాన్ పోచంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి)

మండలంలోని ఇంద్రియల గ్రామానికి చెందిన డాక్టర్. పావిరాల మహేందర్ యాదవ్ కృషి, పట్టుదలతో ఉస్మానియా యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తితో ఉన్నత లక్ష్యాలను సాధించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మహేందర్‌ను సన్మానించి అభినందించారు. ఆయన విజయాన్ని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కోర్టు ఉత్తర్వులతో మళ్లీ బాధ్యతలు స్వీకరించిన భూపాల్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి):

కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్‌గా కందడి భూపాల్ రెడ్డి మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకవర్గం సమావేశమైంది. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం ఆయనను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఆర్డీఓ గా రమణారెడ్డి

మిర్యాలగూడ, మే 05,( ప్రజాజ్యోతి ):




మిర్యాలగూడ ఆర్డీవో గా ఎస్.రమణారెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రెవిన్యూ అధికారుల బదిలీలలో భాగంగా మిర్యాలగూడకు రమణారెడ్డిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ కలెక్టర్ స్థాయికి మారిన మిర్యాలగూడ సబ్ డివిజన్ కి మొన్నటి వరకు సబ్ కలెక్టర్ గా ఐఏఎస్ అధికారి నారాయణ అమిత్ విధులు నిర్వహించారు. కాగా ఇటీవల ఆయన బదిలీపై వెళ్లగా ఇన్చార్జిగా వెంకటేశ్వర్లు ఉన్నారు. కాగా మంగళవారం ప్రభుత్వ ఉత్తర్వులలో దేవరకొండ ఆర్డీవో గా పని చేస్తున్న రమణారెడ్డిని మిర్యాలగూడ కేటాయించారు. త్వరలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

# అక్షర జ్ఞానం నేర్పే 'ఉల్లాస్ '.. ఉత్తమమైనది

- మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

అమ్మకు అక్షరమాల

ప్రోగ్రాం పై శిక్షణ

మిర్యాలగూడ, మే 05,( ప్రజాజ్యోతి ):





అమ్మకు అక్షరమాలంటూ విద్యా జ్ఞానాన్ని అందించే ఉల్లాస్ కార్యక్రమం ఉత్తమమైనదని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమంలో భాగంగా మెప్మా రిసోర్స్ పర్సన్స్ కు,ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షులకు,ఎస్ ఎల్ ఎఫ్ ఓ బి మెంబర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ చదువు రాని వాళ్లకు చదువు చెప్పి చదవడం,రాయడం అక్షరాలను అంకెలను గుర్తించడము నేర్పే ఉల్లాస్ కార్యక్రమము చాలా మంచి ప్రోగ్రామ్ అన్నారు. అంతే కాకుండా చదువు రాకుండా ఉండి సమస్యలతోబాధపడకుండా మహిళలకు రక్షణ కల్పించడానికి ఈ కార్యక్రమము ఎంతో బోధపడుతుందని అన్నారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, మహిళా సాధికారతలో భాగంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసుగల మహిళలకు అక్షర జ్ఞానము అందించడం అనేది చాలా ఉత్తమమైన మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య సిఆర్పిలు పద్మ, రమాదేవి కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు సతీష్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా రహదారుల పనులు

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని

అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య

మఠంపల్లి మే 5 (ప్రజా జ్యోతి)



మఠంపల్లి మండలంలోని చెన్నై పాలెం,క్రింది తండా,వరదా పురం పంచాయతీ పరిధిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రోడ్లను రోడ్ల భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులను మంగళవారం రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారామయ్య పరిశీలించారు.ముందుగా అమరవరం నుండి అలింగాపురం వరకు 26 కోట్లతో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు సుదూరం కాలినడకన వెళ్లారు.పనులను పరిశీలించి, గిరిజనులతో కొంతసేపు మాట్లాడారు అలాగే చెన్నై పాలెం క్రింది తండా గ్రామాలలో 11 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు పనులను పరిశీలించారు.రోడ్డు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్, చెన్నాయి పాలెం సర్పంచ్ భూక్యా రవీందర్ నాయక్, ఆర్ అండ్ బి డిఈ రమేష్ బాబు,ఏఈ కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోతు తులసి రామ్ నాయక్, మలోతు నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మరింత కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో రాణించాలి .. కలెక్టర్. బి చంద్రశేఖర్





నల్గొండ మే 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): విద్యార్థులు మరింత కష్టపడి చదివి, ఉన్నత స్థాయిలో రాణించాలని కలెక్టర్. బి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ పట్టణం లోని పద్మా నగర్ మిర్యాల కమలమ్మ వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించగా అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుంటే భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగుతారని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే విజయాలు సాధించడం సులభమని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థల దాత మిర్యాల యాదగిరి రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉష ప్రకాష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు సాగునీరు అందేలా చూడాలి

**కాలువలు చెక్ డాములు తక్షణమే మరమ్మతులు చేయాలి**

**బిఆర్ఎస్ నాయకురాలు శ్రీమతి పాల్వాయి స్రవంతి**



**మునుగోడు, మే, 05 (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని పలివెల చీకటిమవిడి గ్రామాల మధ్య లో ఉన్న చెక్ డామ్ మరియు దానికి అనుబంధంగా ఉన్న కాలువ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం స్థానిక సమస్యల తీవ్రతను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 8 గ్రామాలకు సాగునీరు అందించే కాలువ పనులను ఆమె స్వయంగా పరిశీలించారు.ప్రస్తుతం ఈ కాలువ పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉందని, దీనివల్ల నీటి సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆమె గుర్తించారు.ముఖ్యంగా పలివెల , ఎల్లలగూడెం, కాచలాపురం , జక్కలవారి గూడెం,సింగారం,జమాస్తాన్ పల్లి,మునుగోడు మండలం,వంటి గ్రామాలకు ఈ కాలువ ద్వారా ప్రయోజనం చేకూరాల్సి ఉంది.డిమాండ్లు ప్రభుత్వానికి విన్నపం: ప్రభుత్వం తక్షణమే స్పందించి, శిథిలావస్థకు చేరిన ఈ కాలువకు మరమ్మతులు చేపట్టి, ఆధునీకరించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేకు సూచనస్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం చెరువును పరిశీలించిన అధికారులు

**గత కొన్ని రోజులుగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న వైనం**

**అధికారులకు ఫిర్యాదు చేసిన సిపిఎం నేతలు**

**సంస్థాన్ నారాయణపురం,**

మే 05, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలోని చెరువులో గత కొన్ని రోజులుగా మట్టిని అక్రమంగా తరలిపోతున్నది. ఈ విషయాన్ని స్థానిక సిపిఎం నేతలు రాచకొండ కృష్ణయ్య, కొమ్ము మల్లేశం లతోపాటు మరికొందరు చెరువుని పరిశీలించి రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులోని మట్టితో పాటు చెరువు కట్టను చెట్లను తొలగిస్తూ ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. చెరువులో లోతైన గుంతలు ఏర్పాటు చేసి మట్టిని తోడేస్తున్నారని ఆరోపించారు. చెరువు ఆనవాలనే చెరిపేసే ప్రమాదం ఉందని, వర్షాలు వస్తే చెరువులో నీరు నిలిచే అవకాశం లేకుండా పోతున్నదని ఆరోపించారు. దీనితో గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులు స్పందించి మంగళవారం చెరువును మట్టి తోడిన ప్రాంతాలను పరిశీలించారు. మట్టిని తోడేసిన వారిపై చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు.



# రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ధాన్యం తరలింపులో వేగం పెరగాలి....**

**ధాన్యం లారీలు దిగుమతి చేసుకోవడానికి రైస్ మిల్లర్లు సహకరించాలి**

**పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**

**చిట్యాలలో కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని ఏర్పాట్లతో ధాన్యం కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**







**చిట్యాల మే 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రబీ ధాన్యం సేకరణ ప్రక్రియలో వేగం పెంచి, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిని సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రానికి వస్తున్న ధాన్యం వివరాలు, హమాలీల సంఖ్య, వాహనాల రాకపోకలు టార్పాలిన్లు లభ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపులో ఎలాంటి ఆటంకాలు కలగకూడదని, ఇందుకోసం లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ట్యాబ్ లో నమోదు చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద వాహనాలు వేగంగా ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా కోసం అదనంగా 10 నుండి 20 లారీలను సిద్ధంగా ఉంచామని కమిషనర్‌కు వివరించారు. హమాలీల కొరత రాకుండా మిల్లర్లకు ముందే సమాచారం అందించామని, ప్రతి కేంద్రంలోనూ 30 మందికి పైగా హమాలీలు పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం వట్టిమర్తిలోని సిద్ధార్థ రైస్ మిల్లును సందర్శించిన కమిషనర్, అక్కడ ధాన్యం దిగుమతి అవుతున్న తీరును పరిశీలించారు. మిల్లుల్లో స్థలం లేని పక్షంలో ధాన్యాన్ని వెంటనే మధ్యంతర గిడ్డంగులకు తరలించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు నాగేశ్వర రావు, రాంపతి నాయక్, పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఏడీ ఛాయాదేవి, తహసిల్దార్ విజయ్, ఆర్ ఐ జానీ షరీఫ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, తెరటిపల్లి హనుమంతు, పందిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్

**నల్గొండ మే 05(ప్రజాజ్యోతి ప్రతినిధి**

): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల విషయంలో లబ్ధిదారుల నుంచి వారం రోజుల్లో ఇల్లు నిర్మించుకునేందుకు ఇష్టం లేదని సమ్మతి లేఖలు తీసుకుని అవసరమైతే రద్దు చేయాలని తెలిపారు. అలాగే ప్రారంభం కాని ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని, యల్ 1, యల్ 3 కేసులపై అధికారులు త్వరితగతిన స్పందించి పైస్థాయికి పంపించాలని



సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఆర్డీవోలు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల చివరి వారంలో గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీల్లో వార్డ్ అధికారులు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు అందుతున్నాయని, ఎక్కడైనా బ్యాంక్ సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ అధికారి పీడి రాజ్ కుమార్, డిఈ వెంకటేశ్వర్లు, ఖాన్ తదితరులు ఉన్నారు.



# యువత పెడదోవ పడితే ఉపేక్షించేది లేదు

### కోదాడ టౌన్ సి.ఐ శివశంకర్ సీరియస్ వార్నింగ్

### అర్ధరాత్రి ఆకతాయిల అల్లర్లపై పోలీసుల ఉక్కుపాదం

### 'మీ బిడ్డల బాధ్యత మీదే', తల్లిదండ్రులకు సి.ఐ కీలక సూచనలు

### అర్ధరాత్రి బైక్ రేసింగ్‌లు చేస్తే వాహనాలు సీజ్,తల్లిదండ్రులపై కూడా కేసులు

### బుల్లెట్బాంబు సౌండ్ వస్తే కఠిన చర్యలు

### సిసి కెమెరాల్లో రికార్డైతే తప్పించుకోలేరు

## కోర్టులచుట్టూతిరగొద్దు,క్రమశిక్షణతో ఉన్నతశిఖరాలను అధిరోహించండి

**కోదాడ టౌన్, మే 05( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కోదాడ టౌన్ పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నారు. పట్టణ యువత పెడదోవ పడుతున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కోదాడ టౌన్ సి.ఐ శివశంకర్ గారు పౌర సమాజానికి ఒక బహిరంగ హెచ్చరిక జారీ చేశారు. ఇటీవల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రాత్రి 10 గంటల తర్వాత యువకులు గుంపులు గుంపులుగా తిరుగుతూ, అల్లర్లు సృష్టిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**?తల్లిదండ్రులదే ప్రాథమిక బాధ్యత:**


ప్రకటనలో భాగంగా సి.ఐ తల్లిదండ్రుల పాత్రను ప్రధానంగా ప్రస్తావించారు. మీ పిల్లలను విచ్చలవిడిగా వదిలేయడం వల్ల వారు చెడు సావాసాలకు అలవాటు పడి, నేరాల బాట పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పిల్లల పట్ల అజాగ్రత్తగా ఉంటే, తదుపరి పోలీసు చర్యలకు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి తల్లిదండ్రూ తమ బిడ్డల ప్రవర్తనను, వారి స్నేహితుల బృందాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, వారిపై రక్షణ కవచంలా ఉండాలని విజ్ఞప్తి చేశారు.కోదాడ పట్టణంలో అర్ధరాత్రి వేళ ద్విచక్ర వాహనాలపై సైర విహారం చేస్తూ ప్రజల నిద్రకు భంగం కలిగించే ఆకతాయిల పట్ల కోదాడ టౌన్ పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. కోదాడ టౌన్ సి.ఐ శివశంకర్ ఈ విషయంపై అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలోని శాంతిభద్రతలను కాపాడటంలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

?పోకిరీల ఆటలు సాగవు నేరుగా జైలుకే,సిసి కెమెరాల నిఘా తప్పించుకోవడం అసాధ్యం:

"రాత్రి 10 గంటల తర్వాత రోడ్లపై కనిపిస్తే ఉపేక్షించేది లేదు"రోడ్లపైకి వచ్చి బైక్ రేసింగ్‌లు చేస్తూ, అల్లర్లు సృష్టిస్తున్న యువకులపై నిఘా ఉంచేందుకు పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఉన్న సిసి కెమెరాలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. "మీరు రోడ్లపై చేసే ప్రతి విన్యాసం, ప్రతి అల్లరి సిసి కెమెరాల్లో రికార్డ్ అవుతోంది. ఆ ఫోటోలు, వీడియోల ఆధారంగా నేరుగా మీ ఇంటికే వచ్చి కేసులు నమోదు చేస్తాం" అని సి.ఐ హెచ్చరించారు. కేవలం యువకులపైనే కాకుండా, వారిని అదుపులో ఉంచని తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన తేల్చి చెప్పారు. అల్లర్లు చేసే యువతపై కేసులు నమోదైతే, వారు తమ జీవితాంతం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, ఇది వారి కెరీర్‌ను పూర్తిగా దెబ్బతీస్తుందని గుర్తు చేశారు. పోలీసులకు పట్టుబడితే ఎటువంటి సిఫార్సులను అంగీకరించబోమని, నిబంధనలు అతిక్రమిస్తే నేరుగా జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. పోకిరీల అల్లర్లను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు.యువతకు దిశానిర్దేశం చేస్తూ,"మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. చదువు, క్రమశిక్షణ, మరియు మంచి అలవాట్లు మాత్రమే మిమ్మల్ని ఉన్నత స్థాయికి చేరుస్తాయి" అని హితవు పలికారు. సమాజంలో గౌరవప్రదంగా బతకాలని, పోలీసు కేసులతో జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని కోరారు. పట్టణ ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు.సేవే మా ధ్యేయం,మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదంతో కోదాడ టౌన్ పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తారని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పత్రికా ముఖంగా హెచ్చరించారు.

**బుల్లెట్ వాహనాల 'బాంబు' సౌండ్లపై ప్రత్యేక దృష్టి:**

ఇటీవల కాలంలో కొంతమంది యువకులు బుల్లెట్ మరియు ఇతర స్పోర్ట్స్ బైక్‌లకు సైలెన్సర్లు మార్చి, గల్లీలలో తిరుగుతూ బాంబులు పేలినట్లుగా భారీ శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరుపై సి.ఐ శివశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వాహనాలను తక్షణమే సీజ్ చేస్తామని, అటువంటి వికృత చేష్టలకు పాల్పడే వారిని నేరుగా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యావంతులైన యువత ఇలాంటి పనుల వల్ల తమ విలువైన భవిష్యత్తును, కెరీర్‌ను పాడుచేసుకోవద్దని హితవు పలికారు.



# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం





**కోదాడ టౌన్, మే 05 ( ప్రజా జ్యోతి):**

?కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 195 వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు ఓరుగంటి శ్రీనివాసరావు, కొండ్లె కృష్ణ, నాగరాజు, లాస్య చరిత ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులుడి. హనుమంత రావు, వి. కృష్ణమూర్తి, సెక్రటరీ తిరుపతయ్య, శిరీష, బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు, పెద్ది శేషు, ఆకుల పుల్లారావు, క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం, వి. రామారావు, కె రవి కుమార్, డాక్టర్ శ్రీకాంత్, పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్, సతీష్, రంగా. శ్రీను, ప్రకాష్, లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# పనకబండలో బిజెపి విజయోత్సవ సంబరాలు

**మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి):**

మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో బిజెపి మోత్కూర్ మండల పార్టీ ఉపాధ్యక్షులు, పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నటానికి ఈ గెలుపే నిదర్శనం అని, రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పైళ్ళ సతీష్ , గ్రామ 21వ బూత్ అధ్యక్షులు నల్లపోగుల వెంకటేష్, బత్తిని జయరాములు, బత్తిని మల్లేష్ , నిలిగోండ జయమ్మ, మార్గం సుజాత పాల్గొన్నారు.



# హమ్మయ్యా... ఎట్టకేలకు పాప దొరికింది...!

## పది రోజులుగా పోలీసుల అన్వేషణ ఫలించింది

**మిర్యాలగూడ, మే 05,( ప్రజాజ్యోతి ):**

మతిస్థిమితం లేని తల్లి చేసిన పనికి పది రోజుల క్రితం అదృశ్యమైన ఏడేళ్ల చిన్నారి లక్ష్మి ఆచూకీ మంగళవారం లభించింది. పది రోజులుగా శక్తి వంచన లేకుండా పాప ఆచూకీ కోసం పోలీసులు పడ్డ శ్రమ ఎట్టకేలకు ఫలించింది. మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో తల్లి, బంధువుల సమక్షంలో చిన్నారిని బాలిక శిశు సంరక్షణ కేంద్రానికి పోలీసులు తరలించారు. మిర్యాలగూడ మండలంలోని రాజీవ్ నగర్ తండాకు చెందిన దివ్య రెండు సంవత్సరాల క్రితం భర్త సంతోష్ చనిపోవడంతో మానసికంగా దెబ్బతిని మతిస్థిమితం కోల్పోయింది. అప్పటినుండి ఆమె తల్లి అయిన తోణుగూరు దుర్గ వద్ద చిన్నారితో సహా ఉంటుంది. అప్పుడప్పుడు చిన్నారిని తీసుకుని బయటికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండేదని, కాగా ఏప్రిల్ 25న, ఇంట్లో ఎవరు లేని సమయంలో చిన్నారిని తీసుకొని బయటికి వెళ్లిన దివ్య ఆమెను ఎక్కడో వదిలిపెట్టేసింది. ఈ విషయంపై అమ్మమ్మ దుర్గ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నాటినుండి చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు వెతుకులాట ప్రారంభించారు. పది రోజులు గడిచిన చిన్నారి ఆచూకీ లభించకపోవడంతో ఈ నెల 4న చిన్నారి మిస్సింగ్ కరపత్రాలను విడుదల చేయడంతో పాటు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు ప్రత్యేక విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కేసు ఛాలెంజింగ్ గా తీసుకున్న డిఎస్పి 30 బృందాలను ఏర్పాటు చేసి పట్టణంలో వీధి వీధి వృధా చేయటం ప్రారంభించారు. దీనిపై పత్రికలు ముమ్మరంగా వార్తలు



ప్రచురించడంతో చిన్నారికి ఆశ్రయమిచ్చిన ఓ మహిళ పాపను పోలీసులకు అప్పగించింది. చిన్నారి తల్లి మతిస్థిమితం లేకపోవడం సంరక్షణ కష్టంగా ఉంటుందని భావించిన పోలీసులు బాలికను నల్లగొండలోని శిశు సంరక్షణ కేంద్రానికి తరలించేందుకుగాను అంగన్వాడి అధికారులకు బాలికను అప్పగించారు. బాలిక ఆచూకీ కనుగొనడం కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన సీఐలు ఎం నాగభూషణరావు, జె సోమ నరసయ్య లతోపాటు మీడియా మిత్రులకు డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బంగారు దుకాణాల భద్రతలో రాజీ పడొద్దు:

**కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి**

**?నేరగాళ్ల కన్ను గోల్డ్ షాపులపైనే..**

**యజమానుల నిర్లక్ష్యం దోపిడీదారులకు వరమే!**

**కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీ అవగాహన సదస్సు**

**భారీగా పాల్గొన్న గోల్డ్ షాపుల యాజమాన్యాలు**

**కోదాడ టౌన్, మే 05 ( ప్రజా జ్యోతి):**

కోదాడ బంగారు దుకాణాల యజమానులు కేవలం వ్యాపార లాభాలపైనే కాకుండా, తమ దుకాణాల భద్రతపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఒక్క క్షణం పాటు వహించే నిర్లక్ష్యం జీవితకాల కష్టాన్ని బూడిద పాలు చేస్తుందని కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో నియోజకవర్గ పరిధిలోని గోల్డ్ షాపుల యాజమాన్యాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక రక్షణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సుదీర్ఘంగా ప్రసంగించారు. ఇటీవల మారుతున్న పరిస్థితుల దృష్ట్యా నేరగాళ్లు అతి తక్కువ సమయంలో భారీ మొత్తంలో సంపదను దోచుకోవడానికి వీలున్న బంగారు దుకాణాలనే తమ ప్రధాన లక్ష్యంగా చేసుకుంటున్నారని, దీనిని అడ్డుకోవడంలో వ్యాపారస్తుల పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు. చాలా దుకాణాల్లో సీసీ కెమెరాలు కేవలం నామమాత్రంగానే ఉంటున్నాయని, ఏదైనా నేరం జరిగినప్పుడు ఫుటేజీని పరిశీలిస్తే అవి పనిచేయకపోవడమో లేదా రికార్డింగ్ నాణ్యత తక్కువగా ఉండటమో జరుగుతోందని, ఇది నేరస్తులకు వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి యజమాని తమ షాపులోని సీసీ కెమెరాలు 24 గంటల పాటు స్పష్టమైన నాణ్యతతో పని చేస్తున్నాయా? రికార్డింగ్ నిరంతరం జరుగుతుందా? అన్నది ప్రతిరోజూ ఉదయం షాపు తెరిచిన వెంటనే స్వయంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. దుకాణం లోపల మాత్రమే కాకుండా, బయట రహదారి వైపు కూడా కెమెరాలు అమర్చుకోవడం ద్వారా అనుమానితుల కదలికలను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.?అలాగే, సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భాగంగా ప్రతి దుకాణంలో ఆధునిక సెన్సార్ అలారం సిస్టమ్‌లు ఏర్పాటు చేసుకోవాలని, ఇవి అత్యవసర సమయంలో యజమానులను మరియు పోలీసులను అప్రమత్తం చేస్తాయని తెలిపారు. రాత్రి సమయాల్లో షాపులకు వేసే తాళాలు అత్యంత పటిష్టంగా ఉండాలని, వీలైనంత వరకు శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని సూచించారు. దుకాణాల పరిసరాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు పదేపదే తిరుగుతున్నా లేదా అనుమానాస్పద వాహనాలు కనిపిస్తే మొహమాట పడకుండా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల అప్రమత్తతే నేరాల నియంత్రణలో ప్రధాన ఆయుధమని డీఎస్పీ వివరించారు. పోలీసు యంత్రాంగం నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తుందని, వ్యాపారస్తులు పోలీసులతో సమన్వయం పెంచుకోవడం ద్వారానే చోరీలను ముందుగానే అరికట్టవచ్చని, "జాగ్రత్తే రక్షణ" అనే నినాదంతో ప్రతి యజమాని బాధ్యతగా వ్యవహరించాలని ఆయన గట్టి సందేశాన్ని ఇచ్చారు.?ఈ భారీ అవగాహన సమావేశంలో పట్టణ సీఐ శివశంకర్, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, పట్టణ ఎస్సైలు సుధీర్ కుమార్, చిన్న మల్సూర్, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ మరియు కోదాడ పట్టణంతో పాటు మండలాల పరిధిలోని సుమారు 100 మందికి పైగా బంగారు షాపుల యజమానులు, ఆభరణాల తయారీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# రబీ ధాన్యం సేకరణలో భాగంగా జిల్లాలో 3 లక్షల 18971 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ మే 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): రబీ ధాన్యం సేకరణలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 3 లక్షల 18971 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలుకు 457 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని,37,451 మంది రైతులు సుమారు 762 కోట్ల రూపాయల విలువ చేసే 6,37,798 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకు వచ్చినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యంలో ఇప్పటి వరకు 3,16,690 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరిగిందని, లక్ష 77, 813 టన్నులు ట్యాబ్ ఎంట్రీ చేసి 333 కోట్ల 61 లక్షల రూపాయల చెల్లింపులను 17786 మంది రైతులకు చెల్లించినట్లు అయిన వెల్లడించారు. రబీ ధాన్యం కొనుగోలుకు కోటి 704 గన్ని బ్యాగులను జిల్లాలో సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# మండల ప్రజలు స్వీయ గణన సద్వినియోగం చేసుకోవాలి....

అనంతగిరి మే 05 (ప్రజాజ్యోతి):జనగణన వంటి కీలక ప్రక్రియలో ప్రతి పౌరుడు బాధ్యతగా పాల్గొనాలని తహసిల్దార్ హిమబిందు ఓ ప్రకటన ద్వారా కోరారు.ఖచ్చితమైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు సహకరించాలన్నారు.జనగణన ప్రక్రియను సులభంగా,సమగ్రంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు.ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్లో కానీ, మొబైల్ యాప్ ద్వారా కానీ స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు.మే 10వ తేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతి కుటుంబం తమ వివరాలను సమగ్రంగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న వారు స్వయంగా నమోదు చేసుకోవచ్చుని, అవసరమైన వారికి గ్రామ,వార్డు స్థాయిలో సహాయం అందుబాటులో ఉంటుందన్నారు.ఖచ్చితమైన జనగణన డేటా ఆధారంగా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు,మౌలిక సదుపాయాల అభివృద్ధి, వనరుల పంపిణీ వంటి అంశాలు మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు.ప్రజలు తమ వివరాలను నిజాయితీగా నమోదు చేయాలని,వ్యక్తిగత సమాచార భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని,ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు.



# వైభవంగా హిందూ సమ్మేళనం

### హిందుత్వం మతం కాదు అది ఒక జీవన విధానం

### చేజర్ల పీఠాధిపతి శ్రీనివాసానంద స్వామీజీ

**నాగార్జునసాగర్,మే 5 ప్రజా జ్యోతి**

హిందుత్వం,హిందూ ధర్మం మరియు భారతీయ తత్వం అనేది కేవలం ఒక మతం కాదని,అది ఒక ఉన్నతమైన జీవన విధానమని సిద్ధాశ్రమం చేజర్ల పీఠాధిపతి, శ్రీశైల రాష్ట్ర సాధు పరివార్ అధ్యక్షులు శ్రీనివాసానంద స్వామీజీ అన్నారు. మంగళవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఠాధిపతి, శ్రీశైల రాష్ట్ర సాధు పరివార్ అధ్యక్షులు శ్రీనివాసానంద స్వామీజీ హాజరయ్యారు, ఈ సందర్భంగా మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,సంప్రదాయ కోలాట నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అనంతరం స్వామీజీ మాట్లాడుతూ,నేటి సమాజంలో హిందువులందరూ తమ ఉద్యోగాలను, అధికారాలను,అహాన్ని మరియు ఆస్తులను పక్కనపెట్టి ధర్మ రక్షణ కోసం ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక ఉపాధ్యాయుడు తన బోధన ద్వారా ఒక తరాన్నే జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతారని,అదేవిధంగా ఒక తల్లి తలుచుకుంటే తన సంతానాన్ని ధర్మ మార్గంలో నడిపి సమాజానికి మంచి సంస్కారం కలిగిన పౌరులను అందించగలదని పేర్కొన్నారు.ముక్కోటి దేవతలు కొలువై ఉన్న గోమాత నేడు దీన స్థితిలో ఉండటంపై స్వామీజీ ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగు రాష్ట్రాలలో ఏడు లక్షల హెక్టార్ల దేవాలయ భూములు ఉన్నప్పటికీ, గోవులు రోడ్ల పక్కన చెత్తను,ప్లాస్టిక్ కవర్లను తింటూ కబేలాలకు తరలిపోతుంటే మన ధర్మం ఏం చేస్తోంది అని ఆయన ప్రశ్నించారు హిందూ దేవాలయాలకు స్వతంత్రం కావాలని,ప్రతి ఒక్కరూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా భగవంతుడిని దర్శించుకునే హక్కు ఉండాలని డిమాండ్ చేశారు.మస్తక జ్ఞానాన్ని పుస్తక రూపంలో ప్రపంచానికి అందించిన ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ నేలలో సాగర్ వాసులు నివసిస్తున్నందుకు గర్వపడాలన్నారు. హిందూ ధర్మంలో ఏవైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుని అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో నల్లగొండ సింధూర హాస్పిటల్ డాక్టర్ సింధూర,ఆర్ఎస్ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ, స్థానిక హిందూ సమ్మేళనం కార్యవర్గ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.





